సాక్షి
వైఎస్సార్ జిల్లా

శుక్రవారం । 2 । ఫిబ్రవరి । 2024



వాలీబాల్ విజేతగా కడప

'ఆడుదాం ఆంధ్ర' జిల్లాస్థాయి పోటీలు కడప నగరంలోని డీఎస్ఏ క్రీడామైదానంలో జరుగుతున్నాయి.వాలీబాల్ పోటీలో కడప మహిళల జట్టు చాంపియన్‌గా నిలిచింది. -IIలో



వైఎస్సార్‌సీపీకి నీరాజనం

సామాన్య ప్రజలు స్వచ్ఛందంగా వైఎస్సార్‌సీపీకి నీరాజనం పడుతున్నారు. గురవారం జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో టీడీపీ, బీజేపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. -IIలో



వాతావరణం

జిల్లాలో గురువారం 22.1 - 34.7 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 7.4 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.
- కడప అగ్రికల్చర్

న్యూస్‌రీల్

నేడు 'స్టాఫ్ నర్స్' నియామకాల కౌన్సెలింగ్

కడప రూరల్: వైద్య, ఆరోగ్య శాఖ ప్రాంతీయ కార్యాలయం జోన్–4 పరిధిలో శుక్రవారం స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సుల నియామకాల కౌన్సెలింగ్‌ను నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రత్నకుమారి తెలిపారు. మొత్తం 67 మందికి రాయలసీమ జిల్లాల పరిధిలో నియామకాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కౌన్సెలింగ్ ప్రక్రియ ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమవుతుందన్నారు. ఇందుకు సంబంధించిన సమాచారాన్ని ఇది వరకే ఎంపికైన అభ్యర్థులకు పంపామని తెలిపారు.

ఆర్ఐఓగా వెంకటసుబ్బయ్య



కడప ఎడ్యుకేషన్: పులివెందుల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్న బండి వెంకటసుబ్బయ్యను బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఆర్ఐఓ(ఎఫ్ఏసీ)గా నియమితులయ్యారు. గురువారం కడపలో ఆయన బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్యను ఇంటర్ ఆర్‌జేడీ రవి, ఇంటర్ డీవీఈఓ శ్రీనివాసులరెడ్డి, డీఈసీ సభ్యులతో పాటు పలు కళాశాలల ప్రిన్సిపాల్స్ సన్మానించారు.

వెబ్‌సైట్ ప్రారంభం

వైవీయూ: యోగివేమన విశ్వవిద్యాలయం లీగల్ సెల్ వెబ్‌సైట్‌ను వైస్ చాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్ గురువారం రిజిస్ట్రార్, లీగల్ సెల్ చైర్మన్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ సత్వర న్యాయ పరిష్కారాల కోసం సమాయత్త వేదికగా ఈ వెబ్‌సైట్ పనిచేస్తుందన్నారు. విశ్వవిద్యాలయానికి సంబంధించి దాఖలైన కోర్టు కేసులను లీగల్‌సెల్ పర్యవేక్షిస్తుందన్నారు. రాష్ట్రస్థాయి లీగల్ కమిటీ, స్టాండింగ్ కౌన్సెల్‌తో సంప్రదించి యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్‌కు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు.ఐటీ అండ్ నెట్‌వర్కింగ్ సెల్ డైరెక్టర్ ఆచార్య టి. శివప్రతాప్, ఆచార్య ఎం.వి.శంకర్ సుమలత తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ



శిరీషనుఅభినందిస్తున్న బండ్లపల్లె ప్రతాప్‌రెడ్డి

కడప ఎడ్యుకేషన్: విజయవాడలో గత నెల 27వ తేదీ నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు నిర్వహించిన సదరన్ సైన్స్ ఫెయిర్‌లో వైఎస్సార్ జిల్లా విద్యార్థిని ప్రతిభ కనబరిచింది. వ్యక్తిగత విభాగంలో జాతీయస్థాయిలో ఐదో స్థానంలో నిలిచింది. సిద్దవటం మండలం భాకరాపేట 11వ బెటాలియన్‌కు చెందిన జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నుంచి శిరీష మల్టీపర్పస్ అగ్రికల్చర్ రోబోట్‌ను ప్రదర్శించింది. పొలాన్ని దున్నడం, విత్తనాలను నాటడం మొదలైన పనులను చేయడం ఈ యంత్రం ప్రత్యేకత. ఈ పోటీలకు 9 రాష్ట్రాల నుంచి వ్యక్తిగత విభాగంలో 75 మంది విద్యార్థులు పాల్గొన్నారు. శిరీష ప్రతిభను చాటి 5వ స్థానాన్ని సాధించింది. శిరీష, గైడ్ టీచర్ రవిశంకర్‌లను సమగ్రశిక్ష ఎస్‌పీడీ శ్రీనివాస్‌లకు ఎస్‌సీఈఆర్టీ రాష్ట్ర డైరెక్టర్ బండ్లపల్లె ప్రతాప్‌రెడ్డి, మ్యూజియం ప్రతినిధులు విశ్వేశ్వరయ్య మెమెంటో, ప్రశంసాపత్రం ఇచ్చి సత్కరించారు. డీఈఓ రాఘవరెడ్డి, వైఎస్సార్ జిల్లా సైన్స్ టీచర్ మహేశ్వ రెడ్డి అభినందనలు తెలిపారు.

17 మంది ఎంపీడీఓల నియామకం

కడప సెవెన్‌రోడ్స్: సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఈసీఐ మార్గదర్శకాల మేరకు 17 మంది ఎంపీడీఓలను జిల్లాకు బదిలీ చేశారు. వీరికి వివిధ మండలాలను కేటాయిస్తూ జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సుధాకర్‌రెడ్డి ప్రొసీడింగ్స్ ఇచ్చారు.

పేరు	మండలం
బి.శివమల్లేశ్వరప్ప	బ్రహ్మంగారిమఠం
ఎం.ఫజుల్ రెహ్మాన్	మైదుకూరు
పి.మధుసూదన్‌రెడ్డి	కాశినాయన
కేవీ సుబ్రమణ్యం	గోపవరం
ఎస్.ఉమామహేశ్వరరావు	సిద్దవటం
ఎస్.అమానుల్లా	అట్లూరు
ఎస్.సుగనశ్రీ	దువ్వూరు
వి.రజనీకాంత్	బద్వేలు
కేవీ కోటేశ్వరరావు	కలసపాడు
జీఎస్ రామచంద్ర	ఒంటిమిట్ట
కె.తేజోష్ణ	లింగాల
ఎస్.షకీలాబేగం	చింతకొమ్మదిన్నె
బి.విజయభాస్కర్	వల్లూరు
జి.లక్ష్మీనరసింహ	పెద్దముడియం
పి.దివాకర్	పులివెందుల
జె.సాల్మన్	సింహాద్రిపురం
పి.మహబూబ్‌బీ	చాపాడు

కొత్తధనమేదీ..



- కడప–బెంగళూరుకు రూ.10లక్షలు
- కంభం–ప్రొద్దుటూరుకు రూ.1000
- మధ్యంతర బడ్జెట్‌లో రైల్వేపరంగా జిల్లాకు మొండిచేయి



కడప–బెంగళూరు రైలుమార్గం

రాజంపేట: పార్లమెంట్‌లో గురువారం కేంద్ర ఆర్థికశాఖమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైల్వేల పురోగతి ఎన్ని'కల'గా మిగిలిపోయింది. ఈ బడ్జెట్‌లో అన్ని విధాలుగా కేంద్రం మొండి చేయి చూపింది. ఉభయ జిల్లాలకు సంబంధించి కొత్తలైన్లు లేవు..కొత్త రైళ్ల పట్టాలు ఎక్కించలేదు. ప్రతిపాదనలో ఉన్న పొడిగింపురైళ్లు కూడా దూరమయ్యాయి. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ అనగానే రొటీన్ బడ్జెట్ తరహాలోనే ఉభయజిల్లా రైల్వేలో కేటాయింపులు అరకొరగానే ఉంటాయని రైలు ప్రయాణీకులు భావించారు. అదే జరిగిందని పెదవివిరిస్తున్నారు. కడప నుంచి కమలాపురం రోడ్డు ఎల్‌సీ 120 గేటు ఆర్వోబీ నిర్మాణానికి రూ,కోటి నిధులు మంజూరు చేశారు.

కడప–బెంగళూరు లైనుకు రూ.10లక్షలు

కడప–బెంగళూరు రైల్వేలైన్‌కు మధ్యంతర బడ్జెట్‌లో రూ.10లక్షలు మాత్రమే కేటాయించారు. ఈ లైను ముందుకుసాగే పరిస్థితులు లేవని నిధుల కేటాయింపును బట్టి తెలుస్తోంది. 2008–2009 లో రూ,3,040 కోట్ల వ్యయంతో ఈ రైల్వేలైన్‌ను చేపట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 నిష్పత్తితో నిధులు అందచేసి ప్రాజెక్టు పూర్తి చేయాలన్నది ఆనాటి ఒప్పందం. ఈ మేరకు పెండ్లిమర్రి వరకు లైను వేశారు.

కంభం–ప్రొద్దుటూరు లైన్ రూ.1000 మాత్రమే

ఎన్‌డీఏ ప్రభుత్వం హయాంలో ఆవిర్భవించిన కొత్త రైలుమార్గం కంభం–ప్రొద్దుటూరు రైల్వేలైన్ సర్వే దశలో ఉండిపోయింది. మోదీ ప్రధాని అయిన తర్వాత సర్వే కోసం బడ్జెట్‌లో నిధులు ప్రకటించారు. ఈ రైల్వేలైన్ సర్వే కోసం ఆర్‌వీఎన్‌ఎల్ గతంలో టెండర్లను కూడా పిలిచింది. 2015 రైల్వే బడ్జెట్‌లో కంభం–ప్రొద్దుటూరు కొత్తరైల్వేలైన్ కోసం రూ.10లక్షలు కేటాయించారు. అయితే దీని అంచనా వ్యయం రూ. 829కోట్లు కాగా దూరం 142కి.మీ ఉందని రైల్వే వర్గాల సమాచారం. 2016లో రైల్వే బడ్జెట్‌లో రూ.కోటి వ్యయం చేశారు. ఈ ఏడాది బడ్జెట్‌లో వెయ్యిరూపాయిలు కేటాయించారు. దీంతో దీనిని అందుబాటులోకి తీసుకొస్తారనేది ప్రశ్నార్థకరంగా మారింది. యూపీఏ సర్కారు హయాంలో మంజూరు భాకరాపేట–గిద్దలూరు రైల్వేలైన్‌ను ఆటకెక్కించేశారు.

నందలూరుకు న్యూ రైల్వే రన్నింగ్‌రూం..

ఉభయ జిల్లాలో రైల్వేపరంగా ప్రసిద్ధి చెందిన నందలూరు రైల్వేకేంద్రంలో న్యూ రైల్వేరన్నింగ్‌రూం నిర్మాణం కోసం రైల్వే బడ్జెట్‌లో రూ.3.32 కోటి మంజూరు చేశారు. గతంలో కోటి వ్యయంతో ఏసీ రన్నింగ్‌రూం కేటాయించి, పనులు చేపట్టి మధ్యలో ఆపేశారు.

నందలూరు ప్రాముఖ్యతను గుర్తించారు



నందలూరు రైల్వేకేంద్రం ప్రాముఖ్యతను ఇప్పటికైనా రైల్వేశాఖ గుర్తించింది. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో నందలూరులో న్యూ రన్నింగ్‌రూం నిర్మాణం చేపడతామని ప్రకటించడం అభినందనీయం. –మేడా రఘునాథరెడ్డి, అధినేత, ఎమ్మార్‌కేఆర్ సంస్థ, నందలూరు

రన్నింగ్‌రూం నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్



ఉభయ జిల్లాలో రైల్వే అంటే నందలూరు. అలాంటి నందలూరుకు బడ్జెట్‌లో న్యూ రన్నింగ్‌రూం నిర్మించేందుకు నిధులు కేటాయించారు. గతంలో నందలూరుకు మంజూరైన ఏసీ రన్నింగ్ రూంను తరలించేశారు. మళ్లీ న్యూ రన్నింగ్ రూం నిర్మాణానికి బడ్జెట్ గ్రీన్‌సిగ్నల్ పడింది. – అరిగె మణి, వైఎస్సార్‌సీపీ కాపునేత, నందలూరు

జిల్లాకు ప్రతిసారి మొండిచేయి



జిల్లాకు రైల్వేపరంగా ప్రతిసారి బడ్జెట్‌లో మొండి చేయి చూపుతున్నారు. ఓబులవారిపల్లె–కృష్ణపట్నం రైలుమార్గం ఉన్నా ఇప్పటి వరకు ఒక రైలును నడపలేదు. కొత్త రైలుమార్గాలు సర్వేకు పరిమితమయ్యాయి. నందలూరులో ప్రత్యామ్నాయ రైల్వేపరిశ్రమను మంజూరు చేయలేదు. –రవినాయుడు, ప్రయాణీకుడు, రాజంపేట

మధ్యంతరంపై మిశ్రమం

కేంద్ర బడ్జెట్‌పై బిన్నాభిప్రాయాలు



వైవీయూ: కేంద్ర ఆర్థికశాఖా మంత్రి నిర్మలాసీతారామన్ గురువారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌పై మిశ్రమ స్పందన లభించింది. వ్యవసాయం, పారిశ్రామికరంగం, గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల కోసం మరింత బడ్జెట్ కేటాయింపులు ఉంటే బాగుండేదని కొందరు పేర్కొనగా, టాక్స్‌పేయర్స్‌కు మరోసారి నిరాశ తప్పలేదని ఉద్యోగులు అంటున్నారు. యువత, మహిళాసాధికారతకు దోహదం చేసేలా బడ్జెట్ ఉందని మరికొందరు అభిప్రాయ పడ్డారు.

గ్రామీణాభివృద్ధికి నిధులు కేటాయించాలి



మధ్యంతర బడ్జెట్ కాబట్టి ఉన్నంతలో ఫర్వాలేదనిపించేలా బడ్జెట్ ఉంది. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయరంగం, పారిశ్రామిక రంగం, మౌలిక సదుపాయాలకు కేటాయించిన బడ్జెట్ మరింత ఎక్కువగా ఉంటే బాగుండేది. రక్షణ రంగానికి నిధులు కేటాయించడం దేశభద్రతకు భరోసా ఇచ్చేదే అయినప్పటికీ గ్రామీణ భారత అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయించి ఉంటే మరింత ఆశాజనకంగా ఉండేది.
– డాక్టర్ బీడం విజయ్‌కుమార్, అర్థికశాఖ ఉపన్యాసకులు, ప్రభుత్వ పురుషుల కళాశాల, కడప

వికసిత్ భారత్ లక్ష్యసాధన దిశగా..



మధ్యంతర బడ్జెట్‌లో దీర్ఘకాలిక లక్ష్యాలను సాధించేలా బడ్జెట్ రూపకల్పన చేశారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని పూర్తి చేసి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేలా చర్యలు చేపట్టడం హర్షణీయం. పన్ను స్లాబ్‌లలో ఉద్యోగులకు ఎలాంటి ప్రయోజనం లేకపోవడం నిరాశాజనకం. యువత, మహిళా సాధికారత సాధించేందుకు దోహదం చేసేలా బడ్జెట్ ఉంది. – డాక్టర్ జి.విజయలక్ష్మి, ఆర్థికశాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, కడప

నిరుద్యోగ సమస్యకు పరిష్కారమేది?



కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ నామమాత్రపు బడ్జెట్. గతేడాదితో పోల్చితే పన్నుల నుంచి వచ్చే ఆదాయం పెరిగినప్పటికీ ప్రత్యక్ష , పరోక్ష పన్నుల రేట్ల విషయంలో ఎలాంటి మార్పులు లేకుండా యధాతథంగా ఉంచడంతో టాక్స్‌పేయర్స్‌కు నిరాశే. పేదలకు సోలార్ సెటప్ ఏర్పాటు ద్వారా 300 విద్యుత్ యూనిట్లు ఉచితం అన్నది ఆహ్వానించదగ్గదే అయినప్పటికీ ఎన్నికల సమయం కావడంతో ఇచ్చారనిపిస్తోంది.
– డా.రమేష్ పిచ్చాయ్, ఆర్థిక విశ్లేషకులు, కడప

వేతన జీవులకు నిరాశ



బడ్జెట్లో వేతన జీవులకు ఉపశమనం కలిగించే చర్యలేమి కనిపించలేదు. పన్నుల శ్లాబుల విధానంలో ఎటువంటి మార్పులు చేయకపోవడం బాధాకరం. నిత్యావసరాల ధరలు అకాశాన్నంటుతున్న తరుణంలో ఉద్యోగుల వ్యయాలు కూడా ఇటీవల కాలంలో ఎక్కువగా పెరిగాయి.వీటిని పరిగణలోనికి తీసుకుని పన్ను పరిధిని పెంచి ఉంటే వారికి కొద్దిగా ఉపశమనం లభించేది. – ఒంటేరు శ్రీనివాసులరెడ్డి ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు

6న బహిరంగ వేలం

సిద్దవటం: మహా శివరాత్రి ఉత్సవాల్లో శ్రీనిత్యపూజ స్వామికి భక్తులు సమర్పించుకునే తలనీలాల పోగు హక్కు కోసం ఈనెల 6వ తేదీ మంగళవారం బహిరంగ వేలం పాటను నిర్వహిస్తున్నామని ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి, చైర్మన్ కొండారెడ్డిలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సిద్దవటంలోని శ్రీరంగ నాయక స్వామి ఆలయంలో 6వ తేదీ ఉదయం 11 గంటలకు దేవదాయశాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం జరుగుతుందన్నారు. నిత్యపూజా స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు 2024 మార్చి 7వ తేదీ నుంచి 2024 మార్చి 9వ తేదీ వరకు జరుగుతాయని చెప్పారు. వేలం పాటలో పాల్గొనే ప్రతి పాటాదారుడు ధరావత్తు కింద లక్ష రూపాయలు చెల్లించాలన్నారు. వేలం పాట ముగిసిన వెంటనే హెచ్చు పాటాదారుని ధరావత్తు మినహా మిగిలిన వారి ధరావత్తు నగదును తిరిగి ఇస్తామని చెప్పారు.

పింఛనోత్సాహం

- జిల్లాలో 2,68,881 పింఛన్లు
- రూ 79.55 కోట్లకు పైగా అందజేత



కడపలోని చెమ్ముమియాపేటలో అమీరున్నీసాకు వితంతు పెన్షన్ అందజేస్తున్న వలంటీర్ సునీత



బద్వేలులో పుల్లమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ ప్రేమలత

కడప రూరల్: ఒకటో తేదీ వచ్చిందంటే అవ్వాతాతల్లో పింఛనోత్సాహం తొణికసలాడుతుంది. గురువారం జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్ పింఛన్ కానుక కింద నగదు పంపిణీ ప్రక్రియ ప్రారంభమైంది. మొత్తం 2,68,881 పింఛన్లకు రూ 79,55,79,000 అందజేయాలి. తెల్లవారు జామునుంచే ఆయా ప్రాంతాల్లోని వలంటీర్‌లు ఇంటింటికీ వెళ్లి అర్హులైన వారికి నగదును అందజేయడం ప్రారంభించారు. మొదటి రోజే సాయంత్రం 4.17 గంటల సమయానికే 1,90,223 మందికి నగదును పంపిణీ చేయడంతో 70.75 శాతం నమోదు కావడం గమనార్హం.

జగనయ్య మేలు మరువలేం: బద్వేలు మున్సిపాలిటీలోని శీలంవారిపల్లెలో కటారి పుల్లమ్మ అనే వృద్ధురాలు నివసిస్తోంది. ఉదయాన్నే ఆ ప్రాంత వలంటీర్ ప్రేమలత వెళ్లి పింఛన్ నగదును అందజేసింది. దీంతో పుల్లమ్మ సంతోషం వ్యక్తం చేసింది. గతంలో ముసలోళ్లు పింఛన్ లెక్క కోసం ఎక్కడెక్కడికో వెళ్లి ఇబ్బందులు పడి తెచ్చుకునేవారం. జగనయ్య వచ్చాక మా కష్టాలు గట్టెక్కాయి. ఆయన మేలు మరవలేమని చెబుతోంది.

తహసీల్దార్లకు పోస్టింగ్‌లు

కడప సెవెన్‌రోడ్స్: సాధారణ ఎన్నికల నేపథ్యంలో తహసీల్దార్ల బదిలీలు జరిగాయి. వైఎస్సార్ జిల్లాకు బదిలీపై వచ్చిన 48 మందికి కలెక్టర్ విజయ రామరాజు గురువారం పోస్టింగ్స్ ఇచ్చారు.

పేరు	మండలం
కె.కుప్పయ్య	కాశినాయన
వై.రమేష్‌బాబు	కడప ఆర్డీఓ కార్యాలయ ఏఓ
కేపీ భాగ్యలక్ష్మి	సీకే దిన్నె
ఎస్.ప్రమీల	ఇ–సెక్షన్ కలెక్టరేట్
ఐ.సుబ్రమణ్యం	కమలాపురం
జె.రాము	ఒంటిమిట్ట
సి.కరుణాకర్	జమ్మలమడుగు
కె.బెన్నరాజ్	చక్రాయపేట
ఇ.అమర్‌నాథ్	వీఎన్ పల్లె
ఐ.విజయశ్రీ	రాజుపాలెం
ఎన్ఎస్ కృష్ణకుమార్	కలసపాడు
జిలానీ	తొండూరు
బీవీఎన్ విద్యాసాగర్	ప్రొద్దుటూరు
కె.శ్రీధర్	కలెక్టరేట్ సీ–సెక్షన్ సూపరింటెండెంట్
టీఆర్ జమాలుల్లాఖాన్	లింగాల
వై.నరేంద్రనాథరెడ్డి	మైదుకూరు
ఎస్.ప్రకాశ్‌బాబు	చెన్నూరు
ఎం.భీమేశ్వరరావు	సింహాద్రిపురం
ఎ.నిత్యానందరాజులు	బద్వేలు ఆర్డీఓ కార్యాలయ ఏఓ
ఎం.రోశయ్య	గోపవరం
పి.రాజేశ్వరి	డీ–సెక్షన్ కలెక్టరేట్
ఆర్.వెంకట లక్షుమ్మ	ఆర్డీఓ కార్యాలయ ఏఓ, జమ్మలమడుగు
వెంకటేష్ నాయక్	వేంపల్లె
ఎస్.శివప్రసాద్	కడప
ఎం.వేణుగోపాల్	అట్లూరు
కె.అమర్‌నాథ్	వల్లూరు
డి.రవికుమార్	ఆర్డీఓ కార్యాలయ ఏఓ, పులివెందుల
ఎస్.వెంకట రమణ	మైలవరం
ఎస్.మహేశ్వరిబాయి	బి.కోడూరు
ఇ.వెంకటలక్ష్మి	ఖాజీపేట
జి.సౌజన్యలక్ష్మి	ఎర్రగుంట్ల
సి.చంద్రశేఖర్‌వర్మ	పెండ్లిమర్రి
యు.మధుసూదన్‌రావు	బద్వేలు
జి.ఉమారాణి	దువ్వూరు
సి.శ్రీనివాసులు	కొండాపురం
కె.ధనుంజయులు	హెచ్–సెక్షన్, కలెక్టరేట్
కె.వెంకట రమణ	కడప అర్బన్
టీవీ రమేష్‌బాబు	పులివెందుల
ఎన్.రవికుమార్	పెద్దముడియం
పి.భారతి	జి–సెక్షన్, కలెక్టరేట్
పి.శిరీష	పోరుమామిళ్ల
వీఎన్‌వీఆర్ కృష్ణ	కేఆర్‌ఆర్‌సీ, ఆర్డీఓ కార్యాలయం, కడప
ఎం.భగవతి	వేముల
వి.పుల్లారెడ్డి	జే–సెక్షన్, కలెక్టరేట్
పి.శివరామన్	బ్రహ్మంగారిమఠం
బి.శ్రీనివాసులు	ముద్దనూరు
ఎం.మురాద్‌షావలీ	సిద్దవటం
బి.సువర్ణదేవి	కేఆర్‌ఆర్‌సీ, ఆర్డీఓ ఆఫీసు, జమ్మలమడుగు

తీపి గుమ్మడి.. లాభాల సవ్వడి

- కొత్తరకం వాణిజ్య పంటను సాగు చేస్తున్న రైతులు
- ఉత్తరాది రాష్ట్రాల్లో విపరీతమైన డిమాండ్
- ఎకరాకు రూ.2 లక్షల వరకు లాభం
- పంటకాలం తక్కువ.. పెట్టుబడికి ఢోకా ఉండదు



తంబళ్లపల్లె మండలం మర్రిమాకులపల్లె వద్ద సాగు చేసిన తీపి గుమ్మడి కాయల తోట



లారీలో గుమ్మడిని లోడింగ్ చేస్తున్న కార్మికులు

మదనపల్లె సిటీ/తంబళ్లపల్లె: వినూత్న ఆలోచనలతో కొత్త పంటలు పండిస్తూ రైతన్నలు లాభాలు గడిస్తున్నారు. ముఖ్యంగా పడమటి ప్రాంతాల వారు ఇటీవల వాణిజ్య పంటయిన తీపి గుమ్మడి సాగును ఎంచుకున్నారు. దీంతో లాభాలు పండి రైతుకు ఊరట కలిగింది. ఈ ఏడాది తంబళ్లపల్లె నియోజకవర్గంలోని తంబళ్లపల్లె, పెద్దమండ్యం, కురబలకోట మండలాల్లో పలువురు రైతులు సుమారు 65 ఎక రాల్లో గుమ్మడి సాగు చేశారు. ఈ పంట 110 రోజు ల్లో కోతకు వచ్చి ఆదాయం చేతికి అందుతుంది.

ఎకరానికి రూ.20– రూ.25వేలు ఖర్చు

తీపి గుమ్మడి పంట సాగుకు ఎకరానికి దుక్కులు దున్నడం నుంచి పంట చేతికి వచ్చే వరకు ఎకరానికి అరకిలో విత్తనాలు సరిపోతాయి. మొలకలు కాకుండా విత్తనాలను నేరుగా దుక్కిలో నాటడం సులభమవుతుంది. పూత దశ నుంచి కాయల పరిమాణం పెరిగే వరకు చీడపీడల బారిన పడకుండా రైతులు గుర్తిస్తూ వెంటనే మందులు పిచికారి చేస్తే మంచి దిగుబడి వస్తుంది. 110 రోజుల్లో పంట చేతికి అందుతుంది.

ఎకరానికి 15 టన్నుల వరకు దిగుబడి

భూమిని సారవంతం చేసే విధానం, వాతావరణ అనుకూలతకు బట్టి తీపి గుమ్మడికాయలు ఎకరానికి 10 నుంచి 15 టన్నుల దిగుబడినిస్తాయి. కాయ 5 కిలోల నుంచి 12 కిలోల వరకు బరువు పెరుగుతుంది. పంట మొత్తం ఒకేసారి కోతకు వస్తుంది. నికరంగా రైతుకు ఎకరానికి లక్ష నుంచి రెండు లక్షల వరకు ఆదాయం వస్తుంది.

టన్ను రూ.13 నుంచి 16 వేలు

తీపి గుమ్మడి కాయలకు ఉత్తారాది రాష్ట్రాల్లో మంచి డిమాండ్ ఉండటంతో ప్రస్తుతం టన్ను కాయ నాణ్యతను బట్టి రూ.13 నుంచి రూ.16 వేల వరకు ధరలు పలుకుతున్నాయి.

పొలాల వద్దకే వ్యాపారులు

తీపి గుమ్మడికి మంచి డిమాండ్ ఉండటంతో వ్యాపారులు నేరుగా పొలాల వద్దకే వచ్చి కొనుగోలు చేస్తున్నారు. ఇక్కడి నుంచి ప్రత్యేక వాహనాల్లో ప్యాకింగ్ చేసి తరలిస్తున్నారు.

తంబళ్లపల్లె టు ఆగ్రా

తంబళ్లపల్లె నియోజకవర్గంలో పండించిన తీపి గుమ్మడి దక్షిణ, ఉత్తరాది రాష్ట్రాలకు సైతం ఎగుమతి అవుతున్నాయి. ప్రధానంగా ఈ గుమ్మడి తమిళనాడు, కేరళ, కర్నాటకతో పాటు ఢిల్లీ, అగ్రా, గుజరాత్, మహారాష్ట్ర రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయి. ఇక్కడ పండించిన తీపి గుమ్మడికి ఈ ప్రాంతాల్లో మంచి డిమాండ్ ఉంది. ఈ ప్రాంతాల్లో హల్వా, కేసరి, సాంబారు తయారీకి వీటిని ఎక్కువగా వాడుతారు. వీటితో పాటు పలు స్వీట్లలో కూడా తీపిగుమ్మడి ముక్కలు వాడుతారు.

రెండేళ్లుగా సాగు చేస్తున్నా



తీపి గుమ్మడికాయల సాగు రెండేళ్లుగా సాగు చేస్తున్నా. ఎకరాకు రూ.20 వేల నుంచి 25 వేలు ఖర్చు వస్తుంది. మిగతా పంటల సాగుతో పోలిస్తే ఈ పంట సాగు శ్రమ తక్కువ. చీడపీడల బాధ ఉండదు. నికరమైన ఆదాయం చేతికి వస్తుంది.
–రవీంద్రారెడ్డి, రైతు, మర్రిమాకులపల్లె, తంబళ్లపల్లె మండలం

పెట్టుబడికి ఢోకా ఉండదు



తీపి గుమ్మడి పంట సాగుకు పెట్టుబడి ఖర్చు నష్టపోయే అవకాశం ఉండదు. మార్కెట్‌లో ధర ఉంటే మంచి ఆదాయం వస్తుంది. రెండేళ్లుగా గుమ్మడి సాగు చేస్తున్నా. రైతులు పంట మార్పిడితో వాణిజ్యపంటలైన ఇలాంటి పంటలు సాగు చేస్తే నష్టాలు రావు. –సహదేవ, రైతు, దండువారిపల్లె, తంబళ్లపల్లె మండలం

వాణిజ్య పంటలపై మొగ్గు చూపాలి



టమటా సాగుచేసి మార్కెట్ ధరలు పడిపోయినప్పుడు నష్టపోయే కంటే ఇతర వాణిజ్య పంటలపై రైతులు మొగ్గు చూపాలి. గుమ్మడి, దోస, కర్బూజ, కీర వంటి పంటలతో పాటు తీగ జాతి కూరగాయల పంటలు సాగుచేసినా తక్కువ ఖర్చుతో నికరమైన ఆదాయం పొందవచ్చు. –భీమేష్, ఉద్యానవనశాఖ అధికారి, తంబళ్లపల్లె



ఘర్షణ ఘటనలో 24మందిపై కేసు నమోదు

ముద్దనూరు : వైఎస్సార్‌సీపీ, టీడీపీ వర్గీయుల మధ్య బుధవారం జరిగిన ఘర్షణపై ఇరు వర్గాలకు చెందిన 24మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకుని శాంతి భద్రతలకు విఘాతం కల్పించారని వైఎస్సార్‌సీపీకి చెందిన 12మంది, టీడీపీకి చెందిన 12 మందిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ముద్దనూరు సీఐ నరేష్‌బాబుపై బదిలీ వేటు

ముద్దనూరు : స్థానిక అప్‌గ్రేడ్ పోలీసుస్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరేష్‌బాబుపై ఉన్నతాధికారులు బదిలీవేటు వేశారు. బుధవారం ముద్దనూరులో వైఎస్సార్‌సీపీ, టీడీపీ వర్గీయుల మధ్య ప్రధాన రహదారిలో ఘర్షణ చెలరేగింది. స్థానికంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొన్న సంఘటనలను పరిగణనలోకి తీసుకున్న నేపథ్యంలో కర్నూలు డీఐజీ స్థానిక సీఐ నరేష్‌బాబును అన్నమయ్య జిల్లా వీఆర్‌కు బదిలీచేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం సాయంత్రం సీఐ నరేష్‌బాబు విధులనుంచి రిలీవ్ అయ్యారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

దువ్వూరు : దువ్వూరు పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ గురువారం తనిఖీ చేశారు. సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని ఎస్ఐ శ్రీనివాసులును ఎస్పీ ఆదేశించారు. ఎస్పీ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు.

హత్య కేసులో జీవితఖైదు

కాశినాయన/కడప అర్బన్ : మండలంలోని కోడిగుడ్లపాడు గ్రామానికి చెందిన బాపతి సంజీవరెడ్డికి హత్య కేసులో కడప ఏడీజే కోర్టు జడ్జి ఇంతియాజ్‌అహమ్మద్ జీవితఖైదు విధించారని ఎస్ఐ అమరనాథ్‌రెడ్డి తెలిపారు. 2018 ఆగస్టు 5వ తేదీన సంజీవరెడ్డి అల్లుడు రాజేష్‌రెడ్డి అత్తగారింటికి వచ్చాడు. కుటుంబ కలహాలతో మాటకుమాట పెరిగి రాజేష్‌రెడ్డిని సంజీవరెడ్డి హత్య చేశాడు. వారి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. దీనిపై విచారించిన కోర్టు సంజీవరెడ్డికి జీవిత ఖైదుతో పాటు రూ.500 జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

సబ్ రిజిస్ట్రార్, హెడ్‌కానిస్టేబుల్‌పై కేసు నమోదు

కడప అర్బన్ : కడప తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కోట్లాది రూపాయల విలువ జేసే స్థలాన్ని సబ్ రిజిస్ట్రార్ సుందరేశన్‌తో పాటు, హెడ్ కానిస్టేబుల్ వి.ఎం బాషా, ఇంకా పలువురు కుమ్మక్కై కాజేసేందుకు ప్రయత్నించారని, బాధితుడు శ్రీనివాసుల రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజా తెలిపారు.

బంగారు దుకాణంలో జీఎస్టీ అధికారుల తనిఖీలు

ప్రొద్దుటూరు క్రైం : స్థానిక బంగారు దుకాణంలో జీఎస్టీ అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రెండవ సర్కిల్ సీటీఓ శ్రీనివాసులు సిబ్బందితో తనిఖీలు చేపట్టారు. క్రయ విక్రయాల్లో తేడాలున్నట్లు గుర్తించారు.

ఆడుదాం ఆంధ్ర వాలీబాల్ విజేతగా కడప

- ఖోఖో కింగ్స్ కమలాపురం, జమ్మలమడుగు
- కబడ్డీ విజేత బద్వేల్, పులివెందుల
- క్రికెట్ మినహా ముగిసిన జిల్లాస్థాయి మ్యాచ్‌లు



వాలీబాల్ ఫైనల్ మ్యాచ్‌లో తలపడుతున్న కడప, మైదుకూరు జట్లు

కడప స్పోర్ట్స్ : 'ఆడుదాం ఆంధ్ర' జిల్లా స్థాయి పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. కడప నగరంలోని డీఎస్ఏ క్రీడామైదానంలో గురువారం ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడాంశాలకు సంబంధించిన ఫైనల్ మ్యాచ్‌లు నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కె. జగన్నాథరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా విజేతలుగా నిలిచే క్రీడాకారులకు రాష్ట్రస్థాయి పోటీల్లో చక్కగా రాణించి విజేతలుగా తిరిగిరావాలని ఆకాంక్షించారు. క్రీడాస్ఫూర్తిని చాటిచెప్పేలా హుందాగా వ్యవహరించాలని కోరారు. బహుమతి ప్రదానోత్సవం రోజున విజేతలకు నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. కాగా ఖోఖో క్రీడ నిర్వహణలో కమలాపురం, మైదుకూరు జట్ల మధ్య సాంకేతిక తప్పిదం కారణంగా కాస్త వివాదం తలెత్తినప్పటికీ, డీఎస్‌డీఓ చొరవతో వివాదం సమసిపోయి క్రీడాస్ఫూర్తిని చాటిచెప్పేలా క్రీడాకారులు చక్కటి ఆటతీరును ప్రదర్శించారు. కాగా కేఎస్ఆర్ఎం మైదానంలో నిర్వహించిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లో ప్రొద్దుటూరు, కమలాపురం మ్యాచ్‌లో కాస్త వివాదం తలెత్తడంతో మ్యాచ్‌ను శుక్రవారానికి వాయిదా వేశారు. కాగా ఫైనల్ మ్యాచ్‌లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు కేరింతలతో సందడి చేశారు. కార్యక్రమంలో డీఎస్ఏ కోచ్‌లు అమృత్‌రాజ్, కల్యాణ్, శ్రీనివాసరాజు, మునాఫ్, విలియం కేరీ, సుదర్శన్‌సిద్ధిఖ్, ఫిజికల్ డైరెక్టర్లు శ్రీనివాసులరెడ్డి, ప్రవీణ్‌కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అందించే బహుమతి వివరాలు

ప్రథమస్థానం : రూ.60వేలు
ద్వితీయ స్థానం : రూ. 30వేలు
తృతీయస్థానం : రూ. 10వేలు

విజేతల వివరాలు..

(వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ)

ఖోఖో మహిళలు : జమ్మలమడుగు, కమలాపురం, ప్రొద్దుటూరు
ఖోఖో పురుషులు : కమలాపురం, మైదుకూరు, జమ్మలమడుగు
కబడ్డీ మహిళలు : పులివెందుల, మైదుకూరు, కమలాపురం
కబడ్డీ పురుషులు : బద్వేలు, మైదుకూరు, ప్రొద్దుటూరు
వాలీబాల్ మహిళలు : కడప, మైదుకూరు, పులివెందుల
వాలీబాల్ పురుషులు : సిద్దవటం, మైదుకూరు, జమ్మలమడుగు

డీఎస్పీల నియామకం

కడప అర్బన్ : రాష్ట్ర వ్యాప్తంగా డీఎస్పీలను బదిలీ చేస్తూ రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో వివిధ స్థానాల్లో కేటాయించిన డీఎస్పీల వివరాలిలా ఉన్నాయి.

- చిత్తూరు జిల్లా నగరి డీఎస్పీగా పనిచేస్తున్న కె. రవికుమార్‌ను కడప డీటీసీ డీఎస్పీగా నియమించారు. అన్నమయ్య జిల్లా ఎస్సీ,ఎస్టీ సెల్ డీఎస్పీగా పనిచేస్తున్న ఎస్. సుధాకర్‌ను కడప స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా నియమించారు. తిరుపతి ఆర్ఎస్ఏఎస్‌టీఎఫ్ డీఎస్పీగా పనిచేస్తున్న డి. మురళీధర్‌ను వైఎస్ఆర్ జిల్లా ప్రొద్దుటూరు డీఎస్పీగా నియమించారు. చంద్రగిరి డీఎస్పీగా పనిచేస్తున్న టి.డి యశ్వంత్‌ను జమ్మలమడుగు డీఎస్పీగా నియమించారు.
- జిల్లాలో ఏఆర్ డీఎస్పీగా పనిచేస్తున్న బి. రమణయ్యను తిరుపతికి, చిత్తూరు ఏఆర్ డీఎస్పీ బి. మురళీధర్‌ను కడపకు బదిలీ చేశారు.

జిల్లాలో సీఐలు, ఎస్ఐల బదిలీలు

కడప అర్బన్ : కర్నూలు- కడప రేంజ్ పరిధిలో ఎన్నికల నిబంధనల మేరకు కొందరు సీఐలను, ఎస్ఐలను బదిలీ చేస్తూ డీఐజీ సెంథిల్‌కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

సీఐ పేరు	ప్రస్తుతం	బదిలీ
ఎం. రాంభూపాల్	అటాచ్డ్ అన్నమయ్య	విఆర్ కడప
బి. మనోహర్	అటాచ్డ్ అన్నమయ్య	వి,ఆర్,కడప
కె. దస్తగిరి	అటాచ్డ్ అన్నమయ్య	వి.ఆర్, కడప
కె. శ్రీనివాసనాయక్	అనంతపురం రేంజ్	సీసీఎస్-కడప
ఎం.సుదర్శన్ ప్రసాద్	వి.ఆర్.కడప	అనంతపురం రేంజ్

ఎస్ఐల బదిలీలు

ఎస్ఐ పేరు	ప్రస్తుతం	బదిలీ
కె.వెంకటరెడ్డి	వి.ఆర్ కర్నూలు	వీఎన్ పల్లి
ఎస్. సోమ్లానాయక్	విఆర్ కర్నూలు	ప్రొద్దుటూరు త్రీటౌన్
వి. సుబ్బరాయుడు	వి.ఆర్ కర్నూలు	ప్రొద్దుటూరుటూటౌన్
జి.వి నగేష్	వి.ఆర్ కర్నూలు	కడప ట్రాఫిక్
ఆర్. శ్రీనివాసులు	వి.ఆర్. కర్నూలు	సీసీఎస్,కడప
ఏ. రాధాకృష్ణ	వి.ఆర్ కర్నూలు	ప్రొద్దుటూరు ట్రాఫిక్
యు. ఎర్రన్న	వి.ఆర్ కర్నూలు	రిమ్స్ పిఎస్, కడప
పి. మహమ్మద్ ఆలీఖాన్	విఆర్ కర్నూలు	కడప టూటౌన్ పిఎస్
ఎం.సి రంగయ్య	వి.ఆర్ కర్నూలు	డీటీఆర్‌బీ, కడప
కె. నజీర్ హుసేన్	వి.ఆర్ కర్నూలు	కడప ట్రాఫిక్
సీహెచ్ వెంకటరమణ	విఆర్ కర్నూలు	సీసీఎస్,కడప
జి. మల్లికార్జున	విఆర్ కర్నూలు	ఫ్యాక్షన్ జోన్,కడప
పి. నిర్మలాదేవి	వి.ఆర్ కర్నూలు	ఏహెచ్‌టియు, కడప
టి.కల్పన	వి.ఆర్ కర్నూలు	జమ్మలమడుగు యు/జి పిఎస్
టి.వి.ఎన్ చిరంజీవి	వి.ఆర్ కర్నూలు	ఎర్రగుంట్ల
బి. ఉమాపతి	వి.ఆర్ కర్నూలు	డీఎస్‌బి, కడప
డీసీసిహెచ్ పుల్లయ్య	వి.ఆర్, కర్నూలు	డీటీసీ, కడప

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

వేంపల్లె : వేంపల్లె పట్టణ శివారులోని ఎన్‌టీఆర్ సర్కిల్ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు గురువారం సాయంత్రం ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో వేంపల్లె మండలం చెర్లోపల్లెకు చెందిన కిరణ్, వెలమవారిపల్లె గ్రామానికి చెందిన హనుమంతు నాయక్‌లు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో గాయపడిన వారిని స్థానికులు 108 వాహనంలో వేంపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌కు తీసుకెళ్లారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

వల్లూరు : కడప - తాడిపత్రి ప్రధాన రహదారిపై వల్లూరు మండల పరిధిలోని గోటూరు పెట్రోల్ బంకు సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గంగిరెడ్డి అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు పాల వ్యాపారం చేసి జీవనం సాగించే మండలంలోని పాత గాలివారిపల్లెకు చెందిన గజ్జల గంగిరెడ్డి ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం, కడప వైపు నుంచి ఎర్రగుంట్ల వైపు వెళుతున్న ట్రాక్టర్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో గంగిరెడ్డి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వ్యక్తిని 108 వాహనంలో కడప రిమ్స్‌కు తరలించారు.

పర్మినెంట్ లోక్ అదాలత్ తీర్పు

సుప్రీం తీర్పుతో సమానం

– శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణప్రసాద్



కడప అర్బన్ : పర్మినెంట్ లోక్ అదాలత్‌లో ఇచ్చే తీర్పు సుప్రీం కోర్టులో ఇచ్చే తీర్పుతో సమానమని శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణప్రసాద్ అన్నారు. గురువారం కడప నగర శివార్లలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్) ఐపీ విభాగంలో క్లినికల్ లెక్చర్ గ్యాలరీలో 'శాశ్వత లోక్ అదాలత్' ఆధ్వర్యంలో ప్రజా వినియోగిత సేవా రంగాల్లో న్యాయసేవలపై వైద్యులు, వైద్య సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. పర్మినెంట్ లోక్ అదాలత్ (పీఎల్ఏ) ద్వారా ఫిర్యాదుదారులు ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయం పొందవచ్చన్నారు. పూర్తి వివరాలకు కడపలోని జిల్లా కోర్టు ఆవరణంలో ఉన్న పర్మినెంట్ లోక్ అదాలత్ కార్యాలయంలో లేదా 86396 84279, 99637 31698 నంబర్లలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.వి రమాదేవి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. సురేశ్వర్ రెడ్డి, ఆర్ఎంఓలు, హెచ్ఓడీలు, హెడ్ నర్సులు, మినిస్టీరియల్ స్టాఫ్, పర్మినెంట్ లోక్ అదాలత్ సభ్యుడు ఆదినారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

రూ. లక్ష విలువైన 310 మద్యం బాటిళ్లు స్వాధీనం



అక్రమ మద్యం విక్రయిస్తున్న నిందితుల అరెస్టు వివరాలను తెలియజేస్తున్న కడప చిన్నచౌక్ సీఐ

కడప అర్బన్ : అక్రమ మద్యం రవాణా, విక్రయాలను నివారించే చర్యల్లో భాగంగా కడప చిన్నచౌక్ సీఐ పి. నరసింహారెడ్డి, ఎస్ఐలు ఎం. మహమ్మద్ రఫీ, పి. రవికుమార్‌లు తమ సిబ్బందితో కలిసి ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. తాడిపత్రి-తిరుపతి బైపాస్ రోడ్డులోని దేవుని కడప ఆర్చి వద్ద పాండిచ్చేరి నుంచి తీసుకొచ్చిన మద్యాన్ని అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో దాడి నిర్వహించారు. ఈ దాడిలో కమలాపురం మండలం చిన్నపుత్తకు చెందిన వేంపల్లి రాజేశ్వర్ రెడ్డి, జిల్లాలోని వీఎన్ పల్లి మండలం అనిమెలకు చెందిన పెనుగొండ సిద్దగురులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. లక్ష విలువైన 310 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వీరిని అరెస్ట్ చేయడంలో కృషి చేసిన సీఐ, ఎస్ఐలతో పాటు సిబ్బందిని కడప డీఎస్పీ ఎం.డి.షరీఫ్ ప్రశంసించారు.

ప్రమాదవశాత్తు బావిలో పడిన కారు

ఇద్దరు అరటికాయల వ్యాపారులు మృతి



మృతి చెందిన సుశీల్ కుమార్ సిల్వాని, ప్రకాష్ బూరా ఠాకూర్

లింగాల : లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలో లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమం సమీపంలోని రోడ్డు పక్కనే ఉన్న వ్యవసాయ బావిలో బుధవారం రాత్రి ప్రమాదవశాత్తు కారు పడిపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అరటి కాయల వ్యాపారులు మృతి చెందారు. ఎస్ఐ బీవీ కృష్ణయ్య కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మహారాష్ట్రకు చెందిన సుశీల్‌కుమార్ సిల్వాని (58), ప్రకాష్ బూరా ఠాకూర్ (64)లు కారుతోపాటు బావిలో పడిపోయి అక్కడికక్కడే మృతి చెందారు. బావిలో పూర్తిగా నీరు ఉన్నందున కారు మునిగిపోయింది. యల్లనూరు మండలంలో అరటి కాయలు కొనుగోలు చేసి ఢిల్లీ వాహనానికి లోడు చేయించుకుని తిరిగి కారులో వస్తుండగా లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమ సమీపంలో కారు అదుపు తప్పి బావిలో పడిపోయిందన్నారు. వ్యాపారులు రాత్రి భోజనం చేసేందుకు సమీపంలోని పులివెందులలోని హోటల్‌కు ఫోన్ చేశారన్నారు. వారు ఎంతకూ హోటల్‌కు రాకపోవడంతో హోటల్ యజమానులు వీరికి ఫోన్ చేయగా ఫోన్లు పనిచేయలేదు. దీంతో వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు గాలింపు చర్యలు చేపట్టారు. రోడ్డు పక్కన ఉన్న బావి రక్షణ గోడ పడిపోయి ఉండటంతో బావిలో పడి ఉంటారన్న అనుమానంతో గురువారం ఉదయం బావిలో గాలింపు చర్యలు చేపట్టారు. బావిలో పడిన కారును భారీ పొక్లెయిన్ సహాయంతో వెలికితీశామని ఎస్ఐ తెలిపారు. మృతదేహాలను పులివెందుల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

గంజాయి విక్రయ ముఠా అరెస్టు



నిందితుల అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న సీఐ

కడప అర్బన్ : జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు కడప డీఎస్పీ ఎం.డి షరీఫ్ పర్యవేక్షణలో రిమ్స్ పోలీసు స్టేషన్ సీఐ కె. రామచంద్ర, ఎస్ఐ నారాయణ తమ సిబ్బందితో కలిసి డీటీసీ సర్కిల్ వద్ద ముగ్గురు నిందితులను గురువారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కడప రిమ్స్ పోలీస్‌స్టేషన్ ఆవరణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఐ వివరాలను వెల్లడించారు. ఈ కేసులో అరెస్టయిన నిందితులు సురభి మహేష్, షేక్ ఖాజీవలీ, కొడవ శేఖర్‌లు గంజాయిని విక్రయించడమే తమ వృత్తిగా చేసుకున్నారన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన పాడేరు, అరకుకు వెళ్లి ఎవరికీ అనుమానం రాకుండా అక్కడి నుంచి లారీలలో తీసుకుని వచ్చి కడప నగరంలో విక్రయిస్తుంటారని సమాచారం వచ్చిందన్నారు. డీటీసీ సర్కిల్ వద్ద తనిఖీలు చేపట్టామన్నారు. నిందితుల నుంచి దాదాపు రూ. 2 లక్షల విలువైన 40 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు.

నవశకం

అన్ని వసతులతో సొంతిల్లు కట్టుకున్నాం



గతంలో వసతులు లేనిపూరి కొట్టంలో అగ్నికి, వర్షానికి భయపడుతూ జీవనం సాగించేవాళ్లం. జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత మాకు పక్కా గృహం మంజూరైంది. ప్రభుత్వం విడుదల చేసిన రూ.1.80 లక్షలకు మా కష్టం తోడుచేసి వంటగది, బెడ్ రూమ్, మరుగుదొడ్లు అన్ని వసతులతో సొంతిల్లు కట్టుకున్నాము. పేదల సంక్షేమం కోసం జగనన్న ముఖ్యమంత్రి అయ్యారు. మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నాము.

– ఒరుపల్లి పద్మావతి, మైనలపల్లి, గొల్లపల్లి, చిట్వేలి మండలం, అన్నమయ్య జిల్లా

మళ్లీ జగనన్నే సీఎం కావాలి



నేను ఒంటరి మహిళను. ఆఫీసులకెళ్లి ఏదైనా సర్టిఫికెట్ తెచ్చుకోవాలంటే చాలా కష్టంగా ఉండేది. జగనన్న సురక్ష పథకంలో నాకు అవసరమైన కుల, ఆదాయ సర్టిఫికెట్లు వలంటీర్ ఇంటికే తెచ్చి ఇచ్చాడు. అలాగే నాకు వైఎస్సార్ పింఛన్ కానుక వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా వంటి పథకాలు వస్తున్నాయి. వీటితో ఆర్థిక కష్టాలు తొలగిపోయి సంతోషంగా జీవిస్తున్నాను. ఇదంతా జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత సాధ్యమైంది. మాలాంటి పేదలకోసం జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలి.

– కె.కాంతమ్మ, అరుంధతివాడ, చెర్లోపల్లి గ్రామం, చిట్వేలి మండలం, అన్నమయ్య జిల్లా

మన బడి నాడు-నేడుతో పాఠశాలలు అభివృద్ధి



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలు ఆదర్శంగా ఉంటున్నాయి. మనబడి నాడు-నేడు పేరుతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చివేశారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో కూడా లేని విధంగా సౌకర్యాలు కల్పించారు. మైదుకూరు మండలం వనిపెంట జెడ్పీ హైస్కూల్‌లో నాడు-నేడు మొదటి దశ, రెండో దశలలో కలిపి రూ.66 లక్షలతో పనులు చేపట్టారు. ఈ నిధులతో అదనపు తరగతి గదులు, పిల్లలకు శుద్ధి నీటిని అందించేందుకు ఆర్‌ఓప్లాంట్, చక్కటి టాయిలెట్స్, పాత భవనాలకు మేజర్ మరమ్మతులు, విద్యుద్దీకరణ, పెయింటింగ్, డ్యూయల్ డెస్కులు వంటివి పాఠశాలలకు సమకూరాయి. దీంతో పాఠశాల సర్వాంగ సుందరంగా మారింది. విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడింది.

– మేకల గురయ్య, హెడ్మాస్టర్, జెడ్పీ హైస్కూల్, వనిపెంట, మైదుకూరు మండలం.

వైఎస్సార్‌సీపీకి నీరాజనం

ప్రొద్దుటూరు : సామాన్య ప్రజలు స్వచ్ఛందంగా వైఎస్సార్‌సీపీకి నీరాజనం పడుతున్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని అమృతానగర్‌లో ఎమ్మెల్యే రాచమల్లు సమక్షంలో టీడీపీ నుంచి 100 కుటుంబాల వారు వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాన్య ప్రజలు ఏ పార్టీని ఆదరిస్తారో ఆ పార్టీ ప్రజా సేవ చేసేందుకు అధికారంలోకి వస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికి అందించామన్నారు. చంద్రబాబు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు. ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయని టీడీపీ, జనసేన, కాంగ్రెస్, కమ్యూనిస్టులు అందరు కలసి గుంపులుగా ఓట్ల కోసం వస్తారన్నారు. ప్రజలు సత్యాన్ని గ్రహించి మంచి చేసిం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అని, ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్‌పీసీఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, వార్డు సభ్యుడు లక్ష్మీనారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి..

చెన్నూరు : మండలంలోని ఉప్పరపల్లి దళితవాడలో ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మా రాజేంద్రప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో 15 కుటుంబాల వారు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను చూసి ప్రజలు వైఎస్సార్‌సీపీకి బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు, పార్టీలో చేరిన వారిలో భూమా బ్రదర్స్, శ్రీనివాసులు, సతీష్, దివాకర్, వెంకటరమణ, బుజ్జి, శ్రీనివాసులు, సుబ్బరాయుడు, శేఖర్, కేశవ, వెంకటస్వామి, సుబ్బరాయుడు, పెండ్లిమర్రి రామచంద్ర, లక్ష్మీదేవి, పద్మావతి, లక్ష్మీదేవి కుటుంబాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు ఎర్రసాని మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎర్రసాని రాజగోపాల్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ గాజులపల్లె సంపూర్ణం రెడ్డి, బోగాల కొండారెడ్డి, ఎంపీటీసీ నిరంజన్ రెడ్డి, పాతకుంట శ్రీనివాసులు రెడ్డి, పుల్లారెడ్డి, గాజులపల్లె సాయినాథ్ రెడ్డి, చింతకుంట సాయిరాం రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి..

ఎర్రగుంట్ల : స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు బ హదూర్ ఆధ్వర్యంలో జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి సమక్షంలో మండల పరిధిలోని చిలంకూరు గ్రామంలో బీజేపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి 50 కుటుంబాల వారు చేరారు. గురువారం రాత్రి జరిగిన సమావేశంలో పార్టీలో చేరిన వారికి వైఎస్సార్‌సీపీ కండువాలు వేసి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో మాలిక్ బాషా, పవన్‌తో పాటు మిగిలిన కుటుంబాల వారు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, చిలంకూరు గ్రామ నాయకులు రఘునందన్‌రెడ్డి, రామక్రిష్ణ, రామాంజనేయరెడ్డి, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి 40 కుటుంబాలు

కొండాపురం : స్థానిక ఎస్టీ కాలనీ (సుగాలికాలనీ)లో రామనాయక్ గుర్రప్పనాయక్, రామంజి నాయక్‌ల ఆధ్వర్యంలో 40 కుటుంబాలను ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి వైఎస్సార్‌సీపీలోకి కండువాలు వేసి గురువారం ఆహ్వానించారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి పార్టీలో చేరామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సుధీర్‌రెడ్డి



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, గుమ్మా రాజేంద్రప్రసాద్‌రెడ్డి